ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 27.12.24 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ - అమెరికా జాతీయ భద్రతా సలహాదారుతో ఇరు దేశాల వ్యూహాత్మక భాగస్వామ్యం పురోగతిపై విస్తృత స్థాయి చర్చలు జరిపారు.

2. కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ నిన్న రాత్రి ఢిల్లీలో మరణించారు.

3. 2024-25 ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి అర్ధభాగంలో బ్యాంకుల లాభా లు కొనసాగుతున్నాయని RBI వెల్లడించింది.

4. మెల్‌బోర్న్ లో భారత్‌తో జ రుగుతున్న బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ నాల్గవ టెస్ట్ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా 2వ రోజు తమ ఇన్నింగ్స్‌ను తిరిగి ప్రారంభించింది.

**JAISHANKAR – US**

విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ నిన్న రాత్రి అమెరికా జాతీయ భద్రతా సలహాదారు జేక్ సుల్లివన్‌తో వాషింగ్టన్ డీసీలో సమావేశమయ్యారు. ఇరువురు నేతలు భారత్-అమెరికా వ్యూహాత్మక భాగస్వామ్యం పురోగతిపై విస్తృత చర్చలు జరిపారు . ప్రస్తుత ప్రాంతీయ , అంతర్జాతీయ పరిణామాలపై అభిప్రాయాలను పంచుకున్నారు. డాక్టర్ జైశంకర్ ఈనెల 24 నుండి 6 రోజుల పాటు అమెరికాలో పర్యటనలో ఉన్నారు. జై శంకర్ - అమెరికా విదేశాంగ మంత్రితో సమావేశమై , కీలక ద్వైపాక్షిక , ప్రాంతీయ, ప్రపంచ సమస్యలపై చర్చి స్తారు. ఈ పర్యటనలో డాక్టర్ జైశంకర్ అమెరికాలోని భారత కాన్సుల్ జనరల్స్ సదస్సుకు కూడా

అధ్యక్షత వహిస్తారు.

**NSD**

## MANMOHAN – CONDOLENCE

కాంగ్రెస్ సీనియర్ నేత, భారత మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ తీవ్ర అనారోగ్యంతో నిన్న రాత్రి ఢిల్లీలోని ఎయిమ్స్ ఆసుపత్రిలో మరణించారు . ఆయన వయసు 92 సంవత్సరాలు. డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి పట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము , ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కడ్, ప్రధానమంత్రి నరేంద్రమోదీ సంతాపం వ్యక్తం చేశారు. రాష్ట్రపతి తన సందేశంలో, దేశం గర్వించదగిన వారిలో మన్మోహన్ ఒకర ని, భారత ఆర్థిక వ్యవస్థను సంస్కరించడంలో ఆయన కీలకమైన కృషి చేశారని అన్నారు. ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కడ్ తన సందేశంలో, భారతదేశ ఆర్థిక రంగాన్ని మార్చిన విశిష్ట ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ అని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ తమ సందేశంలో - దేశం అత్యంత విశిష్ట నాయకుల్లో ఒకరిని కోల్పోయిం దని అన్నారు. డా. సింగ్ , నిరాడంబరమైన మూలాల నుండి ఎదిగి , గౌరవనీయమైన ఆర్థికవేత్త అయ్యారని పేర్కొన్నారు. ఆర్థిక మంత్రిగా ను వివిధ ప్రభుత్వ పదవుల్లోను ఆయన సేవలందించారని , భారత ఆర్థిక విధానంపై తనదైన ముద్ర వేశారని మోదీ అన్నారు. ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో ప్రజల జీవితాలను మెరుగుపరిచేందుకు ఆయన చేసిన విస్తృత ప్రయత్నాలను గుర్తు చేసుకున్నారు . ఆర్‌బీఐ గవర్నర్‌గా , ఆర్థిక మంత్రిగా, ప్రధానమంత్రిగా డాక్టర్ మన్మోహన్ సింగ్ ముఖ్యమైన పాత్ర పోషించారని కేంద్ర హోంమంత్రి అమిత్ షా తన సంతాప సందేశంలో పేర్కొన్నారు. కేంద్ర మంత్రి, బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డా తన సందేశంలో , డాక్టర్ సింగ్ నాయకత్వం - పార్టీ శ్రేణులకు అతీతంగా ప్రశంసలు , గౌరవాన్ని పొందిందని, ఆయన అనుసరించిన విధానాలు దేశ నిర్మాణ సాధనలో తరతరాలకు స్ఫూర్తినిస్తుందని అన్నారు. కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తమ సంతాప సందేశంలో డాక్టర్ సింగ్ నాయకత్వం , వినయం, అంకితభావం ఎప్పటికీ గుర్తుంటాయని అన్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే తన సంతాప సందేశంలో , భారతదేశం ఒక దూరదృష్టి గల రాజనీతిజ్ఞుడిని, సమగ్రత కలిగిన నాయకున్ని, అసమానమైన ఒక ఆర్థికవేత్తను

కోల్పోయిందని అన్నారు. దేశ నిర్మాణానికి డాక్టర్ సింగ్ చేసిన అపారమైన కృషి భారతదేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని ఉద్ఘాటించారు. కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ తమ సంతాప సందేశంలో - డాక్టర్ సింగ్ భారతదేశాన్ని దూరదృష్టితో, సమగ్రతతో నడిపించారని పేర్కొన్నారు. డాక్టర్ సింగ్ విషయ పరిజ్ఞానం, ఆర్థిక శాస్త్రంపై లోతైన అవగాహన - దేశానికి స్ఫూర్తినిచ్చాయని అన్నారు. బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ తన సంతాప సందేశంలో, డాక్టర్ సింగ్ మరణం భారత రాజకీయాలకు తీరని లోటు అని అభివర్ణించారు. డాక్టర్ సింగ్ నాయకత్వంలో భారత ఆర్థిక వ్యవస్థ కొత్త దిశానిర్దేశం చేసిందని అన్నారు.

**NSD**

## NATIONAL MOURNING

మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతికి గౌరవసూచకంగా ఏడు రోజుల జాతీయ సంతాప దినాలు ప్రకటించారు. ఈరోజు జరగాల్సిన అన్ని ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలను రద్దు చేస్తున్నట్లు సంబంధిత వర్గాలు తెలియజేశాయి. డాక్టర్ మన్మోహన్ సింగ్ అంత్యక్రియలు పూర్తి ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహి స్తారు. ఈరోజు ఉదయం 11 గంటలకు కేంద్ర మంత్రివర్గ సమావేశం జరగనుంది. కాంగ్రెస్ పార్టీ కూడా వచ్చే ఏడు రోజుల పాటు కార్యక్రమాలన్నింటినీ రద్దు చేసుకుంది.

**NSD**

## RBI-PROGRESS REPORT

2023-24లో వరుసగా ఆరవ సంవత్సరం బ్యాంకుల లాభా లు పెరిగాయని, 2024-25 ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి అర్థభాగంలో ఇది కొనసాగుతూనే ఉందని RBI వెల్లడించింది. 2023-24లో బ్యాంకులు ఆస్తులపై రాబడి , 1.4 శాతం , ఈక్విటీపై రాబడి , 14.6 శాతంగా ఉందని ఆర్‌బిఐ విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపింది. స్థూల నిరర్థక ఆస్తుల నిష్పత్తి 13 ఏళ్లలో కనిష్ట స్థాయికి పడిపోయిందని , ఈ ఏడాది మార్చి చివరి నాటికి 2.7 శాతానికి , సెప్టెంబర్ చివరి నాటికి 2.5 శాతానికి తగ్గిందని, బ్యాంకుల ఆస్తుల నాణ్యత మెరుగుపడటం కొనసాగిందని ఆ నివేదికలో పేర్కొంది. గత ఏడాది లో అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంకుల ఆస్తుల

నాణ్యత వరుసగా మూడవ సంవత్సరం మెరుగ్గా కొనసాగాయని కూడా పేర్కొంది.

NSD

## GOOD GOVERNANCE CONCLUDES

4వ సుశాసన్ సప్తాహ్ 2024, 'ప్రశాసన్ గావ్ కి ఓర్ ప్రచారం విజయవంతంగా ముగిసింది. పరిపాలనా సంస్కరణలు - ప్రజా ఫిర్యాదుల విభాగం ఈ నెల 19 నుండి 25 వరకు జరిగిన సుశాసన్ సప్తాహ్, దేశవ్యాప్త "ప్రశాసన్ గావ్ కి ఓర్" ప్రచారాన్ని సమన్వయం చేసింది. ఈ ప్రచారంలో కేంద్రీకృత ప్రజాపాలన, సేవలను ఇంటింటికీ అందించడంపై దృష్టి సారించారు. 'ప్రశాసన్ గావ్ కి ఓర్' అనేది కేవలం ఒక నినాదం మాత్రమే కాదని, సమర్థవంతమైన పాలనను గ్రామీణ ప్రజలకు మరింత చేరువ చేసేందుకు ఉద్దేశించిన ప్రయత్నమని ప్రధానమంత్రి అన్నారు.

NSD

## CRICKET-IND-AUS - DAY 2

మెల్‌బోర్న్ లో భారత్‌తో జరుగుతున్న బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ నాల్గవ టెస్ట్ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా 2వ రోజు తమ ఇన్నింగ్స్‌ను తిరిగి ప్రారంభించింది. అంతకుముందు, మొదటి రోజు ఆట ముగిసే సమయానికి ఆస్ట్రేలియా జట్టు 6 వికెట్ల నష్టానికి 311 పరుగులు చేసింది. సామ్ కాన్స్టాస్ 60 పరుగులు చేశారు. ఉస్మాన్ ఖవాజా , మార్నస్ లాబుషాగ్నే , అర్ధశతకాలు సాధించగా, స్టీవ్ స్మిత్ సెంచరీ సాధించి అజేయంగా క్రీజ్ లో కొనసాగుతున్నారు. భారత్ తరఫున జస్‌ప్రీత్ బుమ్రా మూడు వికెట్లు పడగొట్టాడు. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో ఇరు జట్లు ఒక్కో మ్యాచ్‌లో గెలిచాయి. కడపటి వార్తలందే సమయానికి ఆస్ట్రేలియా 7 వికెట్ల నష్టానికి 440 పరుగులు చేసింది.

NSD

## AGRICULTURE-SECRETARY

వ్యవసాయం, ఉద్యానవనాలలో సాంప్రదాయ వంగడాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైన ఉందని వ్యవసాయం , రైతుల సంక్షేమ మంత్రిత్వ శాఖ కార్యదర్శి డాక్టర్ దేవేష్ చతుర్వేది

చెప్పారు. న్యూఢిల్లీలో జరిగిన బహుళ భాగస్వాముల సమావేశంలో చతుర్వేది ప్రసంగిస్తూ, జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ , జాతీయ ఆహార భద్రతా మిషన్, విత్తన అభివృద్ధి కార్యక్రమాలు వంటి వివిధ పథకాల ద్వారా సాంప్రదాయ వ్యవసాయం , ఉద్యానవనాలను ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వం సంసిద్ధంగా ఉందని అన్నారు. సాంప్రదాయ రకాల్లో మంచి రుచి, వాసన, రంగు, నాణ్యత, పోషకాహార సమృద్ధి వంటి ప్రత్యేక లక్షణాలు ఉన్నాయని చతుర్వేది వివరించారు.

**NSD**

**NEPAL-COOPERATIVE ORDINANCE**

నేపాల్‌లో సహకార సంస్థలపై ప్రభుత్వం తీసుకొచ్చిన సహకార సంస్థల నియంత్రణ, సభ్యుల పొదుపులను తిరిగి చెల్లించడం వంటి నియమాలు కలిగిన కొత్త ఆర్డినెన్స్ ను దేశ అధ్యక్షుడికి పంపనున్నారు. సింగ్ దర్బార్‌లో మంత్రి మండలి తీసుకున్న నిర్ణయంలో , జాతీయ సహకార అభివృద్ధి బోర్డును రద్దు చేయాలని , సహకార సంస్థలను నియంత్రించడానికి ఒక ఆర్డినెన్స్‌ను ప్రవేశపెట్టాలని కోరుతూ దేశ అధ్యక్షుడికి సిఫార్సు చేయాలని నిర్ణయించారు. సహకార సంస్థలను దర్యాప్తు చేస్తున్న పార్లమెంటరీ కమిటీ సూచనలకు ప్రతిస్పందనగా ఈ ఆర్డినెన్స్ ను తీసుకువచ్చారు.

**NSD**

**SHUKLA MP-I 27.12.2024**

**MANMOHAN - CONDOLENCE**

President Droupadi Murmu, Vice President Jagdeep Dhankhar and Prime Minister Narendra Modi have expressed grief over the passing of former Prime Minister Dr. Manmohan Singh. In her message, the President said, Dr Singh was one of those rare politicians who also straddled the worlds of academia and administration with equal ease. President Murmu also said, the former Prime Minister has made critical contributions in his various roles in public offices to reforming the Indian Economy. In his message, Mr Dhankhar called the former Prime Minister a distinguished economist who transformed India's economic landscape. In his message, Prime Minister Modi said that India mourns the loss of one of its most distinguished leaders. He noted that Dr. Singh, rising from humble origins, became a respected economist. Mr. Modi said, he served in various

government positions as well, including as Finance Minister, leaving a strong imprint on India's economic policy over the years. He also praised Dr. Singh's insightful interventions in Parliament and his extensive efforts to improve the lives of people during his tenure as Prime Minister. In his condolence message, Union Home Minister Amit Shah said Dr. Manmohan Singh played an important role in the governance of the country, from being the Governor of the RBI to the Finance Minister and as the Prime Minister. In his message, Union Minister and BJP President JP Nadda said that Dr Singh's leadership earned admiration and respect across party lines and his legacy will continue to inspire generations in their pursuit of nation-building. Union Information and Broadcasting Minister Ashwini Vaishnaw has expressed sadness over the loss and highlighted that Dr. Singh's leadership, humility, and dedication will always be remembered.

In his condolence message, Congress President Mallikarjun Kharge said, India has lost a visionary statesman, a leader of unimpeachable integrity, and an economist of unparalleled stature. He emphasized that Dr. Singh's immense contributions to nation-building will forever be etched in the annals of Indian history. In his message, Congress leader Rahul Gandhi said, Dr Singh led India with immense wisdom and integrity. He added that Dr. Singh's humility and deep understanding of economics inspired the nation. In his condolence message, Bihar Chief Minister Nitish Kumar described Dr. Singh's demise as an irreparable loss for Indian politics. He said, under Dr. Singh's leadership, the Indian economy was given a new direction.

**Various Sources/0520**

**SHUKLA MP-II 27.12.2024**

**JAISHANKAR - US**

External Affairs Minister S Jaishankar met US National Security Advisor, Jake Sullivan in Washington DC last night. The two leaders held wide-ranging discussions on the progress of the India-US strategic partnership and exchanged views on current regional and global developments. Dr Jaishankar is on a 6-day visiting to United States from December 24. The External Affairs Minister will meet his US counterpart to discuss key bilateral, regional and global issues. During the visit, Dr Jaishankar will also chair a conference of the Consul Generals of India in the USA.

**VARIOUS SOURCES/0545**

**SHUKLA MP-I 27.12.2024**

**NATIONAL MOURNING**

A seven-day national mourning will be declared in honour of the passing of former Prime Minister Dr. Manmohan Singh. Sources have confirmed that all government programmes scheduled for today will be cancelled. Dr. Manmohan Singh’s last rites will be conducted with full state honours. A meeting of the Union Cabinet is scheduled to be held at 11 AM today.

**CB/DIWAKER/0446**

**SHUKLA MP-I 27.12.2024**

**GOOD GOVERNANCE CONCLUDES**

The 4th Sushasan Saptah 2024 and the 'Prashasan Gaon ki Ore' campaign successfully concluded on Wednesday. The Department of Administrative Reforms and Public Grievances coordinated both the Sushasan Saptah and the nationwide "Prashasan Gaon ki Ore" campaign, which took place from the 19th to the 25th of this month. This marks India’s largest campaign focused on citizen-centric governance and the doorstep delivery of services. In his message, the Prime Minister stated, 'Prashasan Gaon ki Ore' is not just a slogan but a transformative effort aimed at bringing effective governance closer to rural communities.

CB/Suparna/0410

**BAIG: AK NP-I 26-12-2024**

**RBI-PROGRESS REPORT**

Reserve Bank of India, RBI has revealed that the profitability of banks has increased for the sixth consecutive year in 2023-24 and continues to rise in the first half of the financial year 2024-25. According to the Report on Trend and Progress of Banking in India 2023-24, released by the RBI on Thursday, banks reported a return on assets,RoA of 1.4 percent and a return on equity,RoE of 14.6 percent. The report also highlighted that the asset quality of banks has continued to improve, with the gross non-performing assets,NPA ratio falling to its lowest in 13 years, 2.7 percent at the end of March this year and 2.5 percent at the end of September this year. Moreover, the report noted that the combined balance sheet of urban co-operative banks expanded in 2023-24, with improved asset quality for the third consecutive year. Capital buffers and

profitability were also strengthened. The non-banking financial companies,NBFC sector showed double-digit credit growth, with its gross NPA ratio dropping to 3.4 percent by the end of September this year.

**<<><>BHAVANA, NISHA, MUMBAI,MAIL,0011 HRS**

**SHUKLA MP-II 27.12.2024**

**CRICKET-IND-AUS - DAY 2**

In Test cricket, Australia resumed their first innings on Day 2 of the fourth Test match of the Border-Gavaskar Trophy against India at Melbourne. The hosts were ___________ for ___________, when last reports came in. Earlier, India had reduced the hosts to 311 for 6 at stumps on Day 1. Sam Konstas sparked the home team's charge with a scintillating 60 runs, marking a dream debut. Usman Khawaja, Marnus Labuschagne, and Steven Smith have contributed with fifties for the hosts. While for India, Jaspreet Bumrah scalped three wickets. Both the teams have won one match each in the five-match series.

**<><><> VISHNU/NET/0526**

**GAURAV EP-I 26-12-2024**

**AGRICULTURE-SECRETARY**

Secretary of the Ministry of Agriculture and Farmers' Welfare, Dr. Devesh Chaturvedi, today emphasized the need to promote traditional varieties of agriculture and horticulture. Addressing a Multi-Stakeholder Convention in New Delhi, the secretary said that the central government is keen to promote traditional varieties of agriculture and horticulture through various schemes such as the National Mission on Natural Farming, the National Food Security Mission, and Seed Development programs. Mr. Chaturvedi explained that traditional varieties contain unique traits such as better taste, aroma, color, cooking quality, and nutritional richness.

**<><><>PRIYA/1832 HRS**

**GAURAV::RZ EP-II 26.12.2024**

**NEPAL-COOPERATIVE ORDINANCE**

In Nepal, the government's new ordinance on cooperatives, which includes rules for regulating cooperatives and returning the savings of members, will be sent to the President today. In a decision taken by

council of Ministers in Singhdurbar, it was decided to scrap the National Cooperative Development Board and recommend for introducing an ordinance to regulate cooperative institutions to the President. The ordinance comes in response to suggestions from a parliamentary committee investigating cooperatives. It sets criteria for returning savings of up to 500,000 Nepali rupees deposited in cooperatives.

The ordinance also creates a National Cooperative Regulatory Authority, which will be independent and self-governing. The authority will follow guidelines set by the Nepal Rastra Bank.

Savings and credit cooperatives are now categorised into three levels, and registration will be done at the local level. The ordinance also sets limits on individual savings and loans: 1 million Nepali rupees for cooperatives within a district, 2.5 million Nepali rupees for cooperatives within a province, and 5 million Nepali rupees for those operating nationwide.

Spokesperson of Nepal government and Minister for Communication and Information Technology Prithvi Subba Gurung, clarified that investigations would be conducted against everyone involved in cooperative fraud cases, regardless of their political affiliation. The ordinance includes provisions regarding the chairperson, secretary, and other members of the commission. Once the President issues the ordinance and it is published in the national gazette, it will come into effect. It also needs to be endorsed by the upcoming winter session of the Federal Parliament.

**<><><><>SWETA SINGH/ KATHMANDU/ MAIL/ 1645 HRS.**